జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 1 జనవరి 2026
www.prajajyothinews.com

## శాసన సభ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి



వివరాలు 8లో..



## శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ సాధించడంలో ...
# జేఏసీ నాయకుల కృషి అభినందనీయం

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- శంషాబాద్ జేఏసీ,బిఆర్ఎస్ నాయకులను సన్మానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ సాధించడంలో జేఏసీ నాయకుల కృషి అభి నందనీయం అని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించారు.శంషాబాద్ జిహెచ్ఎంసి ప్రత్యేక జోన్ కావాలని పోరాటం చేసిన శంషాబాద్ జేఏసీ నాయకులను ప్రత్యేక జోన్ ఏర్పాటైన సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి శాలువలతో బుధవారం సబితా ఇంద్రారెడ్డి నివాసంలో సన్మానించారు

వివరాలు 2లో..

## ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్



వివరాలు3లో..

## భూగర్ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

- ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






## నూతన సంవత్సర బందోబస్తుపై జిల్లా ఎస్పీ సమీక్ష

- ముఖ్య కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి
- నిర్దేశించిన సమయం వరకే వేడుకలకు అనుమతి
- రిసార్ట్ నిర్వాహకులు అతిథుల వివరాలు నమోదు చేయాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా

వివరాలు 5లో..

# శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ సాధించడంలో జేపీసీ నాయకుల కృషి అభినందనీయం

**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**-శంషాబాద్ జేపీసీ,బిఆర్ఎస్ నాయకులను సన్మానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ సాధించడంలో జేపీసీ నాయకుల క ృషి అభినందనీయం అని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించారు.శంషాబాద్ జిహెచ్ఎంసి ప్రత్యేక జోన్ కావాలని పోరాటం చేసిన శంషాబాద్ జేపీసీ నాయకులను ప్రత్యేక జోన్ ఏర్పాటైన సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి శాలువలతో బుధవారం సబితా ఇంద్రారెడ్డి నివాసంలో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జేపీసీ నాయకులను పోరాట పటిమను అంకిత భావాన్ని మెచ్చుకున్నారు, ఇదే సూర్తేని ప్రాజా సమస్యలపై పోరాటాలలో కూడా కొనసాగించాలని ప్రజలకు ఏ సమస్య వచ్చినా జేపీసీ నాయకులు పార్టీలకు అతీతంగా కలసి కట్టుగా పని చెయ్యాలని అన్నారు. కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ నాయకుల పట్టుదలను గుర్తు చేస్తూ ఇలాంటి పోరాటాలకు బిఅరెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రజలకోసం పని చేసే ఏకైక ఎజెండా తో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ జేపీసీ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభోత్సవం

**- చేసిన కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని,శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు, చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కన, నూతనంగా ఏర్పాటు చేసిన ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ ను ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ యాజమాన్యం హరీష్ హష్మీ కి శుభాకాంక్షలు తెలియజేసి, మరిన్ని శాఖల ంగా విస్తరించి,వ్యాపారాభివ ృద్ధి కావాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమ ంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, భాస్కర్ ముదిరాజ్,హరీష్ రావు,ఉమర్,సమీర్ లాలా,అతిఫ్, మధు, హరీష్,శ్రీకాంత్, భరత్, వెంకటేష్,నిఖిల్,శ్రీనివాస్,అభిరామ్,తదితరులు



పాల్గొన్నారు.

## భూగర్ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

**- ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** భూగర్ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ, బస్తీల్లో మౌలిక వసతులు ఎమ్మెల్యే సహకారంతో కల్పిస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.రోలింగ్ మీడోస్ పలు కాలనీలలో రూ. 55 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు పిఏసీ ఛైర్మెన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జలమండలి అధికారులతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూగర్ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు అలాగే మా ద ృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో శేరిలింగంపల్లి డివిజన్ లో అభివ ృద్ధి పనులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.అత్యవసరం ఉన్న చోట, నిత్యం డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు.కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ.. కాలనీలను అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, రోలింగ్ మీడోస్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి కుమార్, జనరల్ సెక్రటరీ కేశవ రావు, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి,వెంకట్, వెంకట్ రెడ్డి, సెంట్రల్ పార్క్ ఫేస్ 2 జనరల్ సెక్రటరీ వేణు, అరుణ,మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శిల్ప వ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీకర్,విషు?,గోపికాంత్,వెంకటేశ్వరా కాలనీ ప్రెసిడెంట్ ఫణిందర్, మల్లేష్, పవన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: చిర్రా రవీందర్ యాదవ్

**- కొత్త ఏడాది అంతా శుభం కలగాలని ఆకాంక్ష**

**- ప్రతి ఒక్కరికి వారి వారి పనిలో విజయాలు కలగాలని భగవంతుడికి వేడుకోలు**

**- శేరిలింగంపల్లి యువనాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రజలకు భారాస సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ నూతన సం వత్సర శు భాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిన విజయాలు కలగాలని ఆ భగవంతుడిని వేడుకుం టున్నానని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం నుంచి ప్రతి పనిలో వారికి ఘన విజయాలు సాధించేలా భగవంతుడి దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండేలా చూడాలని కోరుకుం టున్న ట్లుగా వెల్లడించారు. నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపు కోవాలని కోరారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరు పండుగ వాతావ రణ ంలో జరుపుకుంటారని గుర్తు చేశారు. నూతన సంవత్సరం వేళ శేరిలింగంపల్లిలోని ప్రజలు, భారాస శ్రేణులు, కార్యకర్తలు, నేతలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలను తెలిపారు.

## 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన ఐఏఎస్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** టీజీవో హైదరాబాద్ జిల్లా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన ఐఏఎస్ ఆవిష్కరిస్తారు రేపు 11:30 కు హైదరాబాద్ కలెక్టరేట్ లో కార్యక్రమం జరుగుతుంది టి జి ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి క ృష్ణయాదవ్. కార్యదర్శి ఎంఏ ఖాదర్ అసోసియేటెడ్ అధ్యక్షులు ఆశన్న వైస్ ప్రెసిడెంట్ ఎస్జీలరెడ్డి ట్రెజరర్ రమణ .ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరుకున్నాను.అ దేవిధంగా హైదరాబాద్ జిల్లా అధికారులకు ఉద్యోగులకు ప్రజలకు 2026నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి .క ృష్ణయాదవ్ కార్యదర్శి ఏమే ఖాదర్ తెలిపారు.

## జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ను కలిసిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**: శేరిలింగంపల్లి జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం డివిజన్ లోని పెండింగ్ పనులను అలాగే చేపట్టవలసిన పలు అభివ ృద్ధి పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న సంకల్పంతో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా సందరరేగా వారు మాట్లాడుతూ నాగోల్ డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన పరిపాలనా, మౌలిక వసతుల సమస్యలను విపులంగా వివరించారు.నాగోల్ డివిజన్ లో అధిక సంఖ్యలో మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు, వ ృద్ధులు, మహిళలు నివసిస్తున్నారని, వారి అవసరాను ద ృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సులభంగా చేరుకునే ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు.ప్రస్తుతం పెద్ద అంబర్‌పేట్ లో ఉన్న డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి వెళ్లాలంటే నాగోల్, తట్టి అన్నారం, బండ్లగూడ, చైతన్యపురి పరిసర ప్రాంతాల ప్రజలు అనవసరంగా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. సమయం, ధనం వ ృథా అవడంతో పాటు ఉద్యోగులు సెలవులు తీసుకోవాల్సిన పరిస్థితి, వ ృద్ధులు తీవ్ర శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో నాగోల్ డివిజన్ కు కేంద్రంగా ఉన్న తట్టి అన్నారం ప్రాంతానికి డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని మార్చితే, పరిపాలన మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ అవుతుందని అన్నారు.లక్షలాది ప్రజలకు నేరుగా ఉపయోగపడే ఈ నిర?యం ద్వారా ప్రజా పాలనకు ఒక మాదిరిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలన్నదే మూల సూత్రమని గుర్తు చేస్తూ, ఈ అంశంపై తక్షణమే సానుకూల నిర?యం తీసుకోవాలని జోనల్ కమిషనర్ ని కోరారు.నాగోల్ డివిజన్ ప్రజల తరపున తాను ఈ ప్రతిపాదనను అధికారికంగా సమ ర్పిస్తున్నానని, అవసరమైతే ఈ అంశాన్ని ఉన్నతాధికారులు, ప్రభుత్వ స్థాయిలో కూడా ప్రస్తావిస్తామని కార్పొరేటర్ స్పష్టం చేశారు.అలాగే నాగోల్ డివిజన్ లో గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల పనులు, పనిచేయని వీధిదీపాలు, అంతర్గత రహదారుల దుస్థితి వంటి సమస్యలను కూడా జోనల్ కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా ఇప్పటికే ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన సీసీ రోడ్ల పను లకు వెంటనే నిధులు విడుదల చేసి, గడువు నిర?యించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నాగోల్ డివిజన్ అభివ ృద్ధి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల సమస్యల పరిష్కారంలో రాజీ లేని పోరాటం కొనసాగుతుందని కార్పొరేటర్ స్పష్టం చేశారు.ఈ అన్ని అంశాలపై జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని, పెండింగ్ పనులపై సమీక్ష చేసి త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అని అన్నారు

# యువత రాజకీయంగా ఎదగాలి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్



**షాబాద్ డిసెంబర్31 (ప్రజాజ్యోతి)** షాబాద్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు సమీర్ కుటుంబ సభ్యులతో మాట్లాడిన చేవెళ్ల ఆసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ యువత రాజకీయంగా ఎదగాలని సమాజంలో గుర్తుంపు తెచ్చుకోవాలని, రాజకీయంగా ఎదిగితే మనం అనుకున్న లక్ష్యం సాధించొచ్చు అని తెలిపారు

# ప్రయాణికుల సౌకర్యం కోసం బస్ స్టాండ్ ఏర్పాటు

## శాశ్వత బస్ స్టాండ్ ఏర్పాటుకు కేకే కృషి,సర్పంచ్ తో కలసి భూమి పూజ చేసిన కేకే కృష్ణ

**షాబాద్ డిసెంబర్ 31(ప్రజాజ్యోతి)** బస్ స్టాండ్ ఏర్పాటు పై హార్శ్యం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు,యువత,చౌదరి గూడ సర్పంచ్ శ్వేతాబోడంపాటి చంద్రబాబుగౌడ్ ప్రయాణికుల,ప్రజల కష్టాలు చూశాడేమో గానీ వారికి ఇబ్బంది ఉండకుండా ఉండేందుకు ముందుకు వచ్చాడు యువ నాయకులు,రియల్టర్ కేకే క ృష్ణ.అనుకున్నదే తడువుగా మండల కేంద్రంలో శాశ్వత ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మా ణానికి సన్నాహాలుమొదలుపెట్టారు.నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గాను జిల్లేడు చౌదరి గూడ మండల కేంద్రంలో బుధవారం స్థానిక సర్పంచ్ శ్వేత చంద్రబాబు తో కలసి భూమి పూజ పనులకు శ్రీకారం చుట్టారు కేకే...ఈ సందర్భం గా కేకే క ృష్ణ మా ట్లాడుతూ,,, ప్రతి రోజు వందల సంఖ్యలో ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూస్తూ ఉండటంతో పాటు ఎండాకాలం,వానాకాలం వల్ల ప్రయాణికులకు అనేక ఇబ్బందులు పడటం చూసి శాశ్వత పరిష్కారం చూపాలని ఉదేశ్యంతో ఆర్టీసీ బస్ స్టాండ్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజల చిరకాల వాంఛను నెర వేర్చాలనేదే నా కోరిక అన్నారు.ఇకముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఏదైనా సహాయం చేయడానికి నా వంతుగా క ృషి చేస్తానని అన్నారు.

**కేకే వారికి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు.**

మండల కేంద్రంలో ఇప్పటివరకు సొంతంగా గ్రామ పంచాయతీ భవనం లేకపో వడం,అలాగే బస్టాండ్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులను చూసిన కేకే క ృష? పెద్ద మనసుతో ముందుకు వచ్చి శాశ్వత బస్టాండ్ ఏర్పాటుకు సొంత నిధులతో చేయడం గర్వించదగ్గ విషయం అని అన్నారు సర్పంచ్ శ్వేత చంద్రబాబ ు...అం తేకాకుండా సొంత గ్రామ పంచాయతీ లేకపోవడం పై స్పందిస్తూ,ప్ర జలకు ,అధికా రులకు అందుబాటులో ఉండేందుకు పాలన కోసం ప్రభుత్వం భవనం నిర్మాణం అయే ంత వరకు రేకులతో కూడినది ఏర్పాటు చేస్తున్నట్లు కేకే హామీ ఇచ్చారని సర్పంచ్



తెలిపారు.శాశ్వత బస్టాండ్ ఏర్పాటు,గ్రామ పంచాయతీ నిర్మాణం పై మండల ప్రజలు,మహిళలు,యువకులు,అధికారులు హార్శ్యం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్న తుప్రా ఖుర్దు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి



**మహేశ్వరం,డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలం చిన్న తుప్రా ఖుర్దు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ని కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి అనంతరం వారిని తుప్రా ఖుర్దు గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించాలని కోరడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించిన ఆయన అతి త్వరలో తుప్రా ఖుర్దు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు రేనట్ల రాజు, తుప్రా ఖుర్దు గ్రామ యువకులు చిటికల యాదగిరి, రాఘవేందర్, హరిక ృష్ణగ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు. యువ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను కలిసిన యశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ బుధవారం నంది నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు ముందస్తుగా తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నూతన డివిజన్లు గా ఏర్పడిన (247) వివేకానంద నగర్ డివి జన్, (248) వెంకటేశ్వర నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుండి, విద్యార్థి విభాగం తరపున కార్పొరేటర్ అభ్యర్థిగా నేను ఆశిస్తున్నానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు యశ్వంత్ కుమార్ విన్నవించుకున్నారు.



# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- కందుకూరు గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి**
**- ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి పక్కన చెత్త చెదారం క్లీన్ చేయించిన**
**- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు**



**మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి)**ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన చెత్త చెదారం లేకుండా జెసిబి ట్రాక్టర్లతో క్లీన్ చేయించారు. కందుకూరు గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా అంతా పరిశుభ్రంగా క్లీన్ గా ఉండాలని సర్పంచ్ పాండు అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయని చెత్తా చెదారం నీటి నిల్వ వల్ల దోమల ఈగల వల్ల అనేకమైన రోగాలు వస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ పాండు కోరారు. కందుకూరు గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా క్లియర్ గా ఉండటమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ పాండు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికొండ పాండు, ఉప సర్పంచ్ సడపు వెంకటేష్, మమతా గౌడ్,మూడో వార్డ్ నిమ్మ రాజశేఖర్ రెడ్డి, ఐదో వార్డ్ కందాడి నరసింహ, 6వ వార్డు మొట్ట రమేష్,కందుకూర్ మండల్ బిసి సెల్ ప్రెసిడెంట్ జగన్ ,సరికొండ జగన్,కందుకూరు గ్రామ శాఖ ప్రెసిడెంట్ గాదె కుమార్ , కందుకూరు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కళ్యాణ్కర్ నిరంజన్, కందుకూర్ మండల ప్రెసిడెంట్ ఆలేటి ప్రభాకర్,కందుకూరు గ్రామం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గాడేలా అనిల్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ సురసాని ప్రతాపరెడ్డి ,పాముల క ృష? కందుకూరు బూత్ ప్రెసిడెంట్ ఎడ్లకృష్ణకాంగ్రెస్ సీనియర్ నాయకులు బంటారం శ్రీను , శ్రీకాంత్, గాండ్ల నవీన్ పాముల రవి
తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన అమీర్పేట సర్పంచ్ పోతుల మల్లమ్మ నారాయణ పోతుల నర్సింగ్ రావ్

**- నూతన సర్పంచులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి**
**- గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలి**
**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**







**మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం మండల పరిధిలోని అమీర్పేట్ గ్రామం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అమీర్పేట్ గ్రామ నూతన సర్పంచిగా 1052 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన పోతుల మల్లమ్మ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ వార్డు సభ్యుడు పోతుల నర్సింగ్ రావ్, వార్డు సభ్యులు బ్యాగరి మీనా రాజు,కావాలి మాధవి సురేష్, అల్వాల మచ్చేందర్ గౌడ్ గార్లతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డిని శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివ ృద్ధికి క ృషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సబితా ఇంద్రారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ అవుల నర్సింహా, మల్గ బాలరాజు ఎర్రవల్లి,ప్రభాకర్ గౌడ్, ఎర్ర బాలయ్య, ఇమ్మడి పాండయ్య, మద్దూరి చెంద్రయ్య, మద్దూరి శంకరయ్య, గాడిగ సాయిలు గౌడ్, కొత్తపల్లి సాయిలు గౌడ్ మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యను పరిష్కరించండి

**- చిన్నమంగళారం గ్రామ సర్పంచ్ తలారి లక్ష్మీ బాలయ్య**

**మొయినాబాద్,డిసెంబర్ 31(ప్రజా జ్యోతి )**చిన్నమంగళారం గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని చిన్నమంగళారం గ్రామ సర్పంచ్ తలారి లక్ష్మీబాలయ్య కోరారు. బుధవారం సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా గ్రామ ంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారానికి క ృషిచేస్తానని ఏఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్,మాజీ సర్పంచ్ నాగులపల్లి రాములు గారు , అదెట్ల వాసుదేవులు గారు,మరియు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.



# శాసన సభ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

**- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి)** శాసన సభ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని నియమించారు.తమకు, శాసన సభలో, శాసన మండలిలో, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా అవకాశం కల్పించిన సందరరేగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, తన్నీరు హరీశ్ రావు,పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిలనుఎమ్మెల్సీలు ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,తనకు మండలిలో పార్టీ విప్ గా అవకాశమిచ్చినందుకు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్పార్టీ అధినేత కేసీఆర్ ని, ఎర్రవెల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందరరేగా అధినేత కేసీఆర్ వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# కల్వకోల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**- ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిరంతర కృషి చేస్తా**
**- కల్వకోల్ ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్**



**మహేశ్వరం,డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి)** కల్వకోల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడమే నా లక్ష్యం అని కల్వకోల్ ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్ అన్నా రు.మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ పంచాయతీకి ఉప సర్పంచ్ ఎన్నుకున్నందుకు మా సర్పంచ్ అలాగే మా పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. అలాగే కల్వ కోల్ గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తానని అన్నారు. ఉప సర్పంచ్ గా నేను కల్వకోలు గ్రామా నికి ఎల్లవేళలా సహకరిస్తానని గ్రామంలో పరిశుద్ధం. సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధిలైట్లు ఇలా ఒక్కొక్క సమస్యను పరిష్కారం చేస్తానని ముఖ్యంగా యూత్ కు ప్లే గ్రౌండ్. ఒక గ్రంథాలయం. గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఒక డాక్టర్ ను ఏర్పాటు చేస్తానని గ్రావ ుస్తులకు ఇలాంటి సమస్య వచ్చినా గ్రామపంచాయతీ పక్కనే నా సొంత ఇల్లు ఉం టుంది ఏ టైం లో నైనా వచ్చి నన్ను సంప్రదించవచ్చు అని ఎవరికి ఎలాంటి సమ స్య ఉన్న వెంటనే సర్పంచ్ ద ృష్టికి తీసుకువెళ్లి సమస ్యలను పరిష్కరిస్తామని గ్రామ అభివ ృద్ధి చేయడమే నా లక్ష్యమని ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడి మృతి





**మొయినాబాద్, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డుకు చెందిన బక్కారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు బక్కారెడ్డి రఘునాథ్ రెడ్డి(23) వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. రఘునాథ్ రెడ్డి మొయినాబాద్ మండలంలో పనిమిత్తం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో మొయినాబాద్ మండలంలోని తాజ్ హోటల్ దగ్గరకు రాగానే హైదరాబాద్ వైపు వెళ్తున్నా గుర్తుతెలియని లారీ రఘునాథ్ రెడ్డి నడిపిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రఘునాథ్ రెడ్డి తలకు, శరీరబాగాలకు తీవ్ర రక్తగాయాలైయ్యాయి. అక్కడికక్కడే యువకుడు మృతిచెందాడు. ఈ మేరకు మొయినాబాద్ పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**కులకచర్ల, డిసెంబర్ 31 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో బుధవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తున్నామని ఈ సందరరేగా సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది వెంకట్ నర్సింలు, వివో ఏ ఉపసర్పంచ్ లౌడియా బుజ్జి, వార్డు సభ్యులు రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, మాన్యా నాయక్, రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ గడువు పొడగింపు

**- 31 మార్చి 2026 వరకు దరఖాస్తులకు అవకాశం**



**వికారాబాద్ జిల్లా, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):** 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ విద్యార్థులకు అందించే పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల (ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటు మెయింటెనెన్స్ ఛార్జీలు) దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వం 31 మార్చి 2026 వరకు పొడిగించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మరియు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి. కమలాకర్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు (ఫ్రెష్, రీన్యువల్) ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ దరఖాస్తులను ఈ పాస్ వెబ్‌సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. స్కాలర్‌షిప్ దరఖాస్తుల్లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే సమీకృత కలెక్టరేట్ భవనంలోని సంబంధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. అలాగే, కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కల్పించి, సకాలంలో దరఖాస్తులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థి హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం

**- ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిరావే దినోత్సవ వేడుకలు**

**- జెండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.**







**మొయినాబాద్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి)** విద్యార్థి పోరాటాల వేగుచుక్కగా నిలిచిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిరావే దినోత్సవ వేడుకలు మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్ఎఫ్ఐ ఆవిరావేన్ని స్మరి స్తూ విప్లవ వీరుడు భగత్సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థిఫెడరేషన్ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 'అధ్యయనం-పోరాటం' నినాదంతో ప్రారంభమైందన్నారు. నేడు దేశవ్యాప్తం గా 30 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. దేశంలో చదువుతున్న ప్రతి విద్యార్థికీ నాణ్యమైన, శాస్త్రీయమైన, ఉచిత విద్య అందాలనే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ అశాస్త్రీయమైన, చరిత్రను వక్రీకరించే విద్యను ప్రవేశపెడుతోందని తీవ్రంగా విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండేండ్లు గడిచినా విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అధ్యక్ష కార్యదర్శులు , రేశ్వంత్,చరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు , ఎండి. ఇరాన్, చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, ఇరాన్, మాల చందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర బందోబస్తుపై జిల్లా ఎస్పీ సమీక్ష

**- ముఖ్య కూడళ్లలో డ్రంక్ అండ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి**

**- నిర్దేశించిన సమయం వరకే వేడుకలకు అనుమతి**

**- రిసార్ట్ నిర్వాహకులు అతిథుల వివరాలు నమోదు చేయాలి**

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా**




**వికారాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ శ స్నేహ మెహ్రా, జిల్లా పోలీస్ అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. వేడుకల సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్య కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. బహిరంగ మద్యపానం, అతివేగం, అనుమతి లేని డీజేలు, అసభ్య ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల రక్షణకు షీ-టీమ్స్, బైక్ రేసింగ్ నివారణకు పెట్రోలింగ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిసార్ట్స్ నిర్వాహకులు అతిథుల వివరాలు నమోదు చేయాలని, ప్రభుత్వ నిర్దేశిత సమయం దాటిన తర్వాత వేడుకలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వైన్ షాపులు, బార్లు, మద్యం అనుమతి ఉన్న రిసార్ట్స్‌లో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించి క్రమశిక్షణతో వేడుకలు జరుపుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాఘవాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించిన మండల విద్యాధికారి

**- ఎఫ్ఉల్ఎస్ అమలుపై పరిశీలన విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం**



**పరిగి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని రాఘవాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి యం. గోపాల్ సందర్శించారు. ఈ సందరరేగా తరగతుల్లో పాఠ్యాంశాల బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి చదువు, రాత, అవగాహన స్థాయిని ప్రశ్నల ద్వారా తెలుసుకున్నారు.పాఠశాలలో ఎఫ్ఎల్ఎస్ విధానం సమర్థవంతంగా అమలవుతున్న తీరును ఆయన పరిశీలించారు. ప్రతి విద్యార్థి అక్షరాలు గుర్తించడం, పదాలు%--%వాక్యాలు చదవడం, సరిగా ఉచ్చరించడం, రాయడం మరియు అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పరీక్షించారు. సంఖ్యా జ్ఞానం లో భాగంగా జోడింపు, తీసివేత వంటి లెక్కలపై విద్యార్థుల ప్రావీణ్యాన్ని కూడా పరిశీలించారు. ఈ సందరరేగా విద్యార్థులతో కలిసి మండల విద్యాధికారి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై ఎఫ్ఎల్ఎస్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం తోడ్పాటునివ్వాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ను, ఉపాధ్యాయులను కోరారు.